# నవభూమి హైదరాబాద్

26 మార్చి ,2025 బుధవారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in


# యాచారం జోవియల్ పాఠశాల నిర్వాకం

- బోనఫైడ్ పేరిట విద్యార్థుల నుండి డబ్బులు వసూలు
- జిల్లా విద్యాధికారికి విద్యార్థులు ఫిర్యాదు
- ఎంఈఓను విచారణకు ఆదేశించిన డీఈవో

**పాఠశాల ఫీజులు మాత్రమే వసూలు చేశామన్న యాజమాన్యం**



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థుల నుండి బోనఫైడ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నట్లు విద్యార్థుల ఫిర్యాదుతో యాచారం జోవియల్ పాఠశాలపై జిల్లా విద్యాధికారి సీరియస్ అయ్యారు. ఈ మేరకు బోనఫైడ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్న జోవియల్ పాఠశాల తీరుపై మండల విద్యాధికారిని విచారణకు ఆదేశించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు.. యాచారం మండల కేంద్రంలోని జోవియల్ హైస్కూల్‌లో పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల నుండి బోనఫైడ్ పేరిట రూ. 500 అధికంగా వసూలు చేస్తున్నారు దీనికి రశీదు సైతం ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అవాక్కయ్యారు. పాఠశాల ఫీజులు చెల్లించినప్పటికీ బోనఫైడ్ లు, టిసిల పేరిట డబ్బులు వసూలు చేయడాన్ని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో పాటు దురుసుగా ప్రవర్తించడంతో చేసేది ఏమీ లేక కొంతమంది డబ్బులు చెల్లించి బోనఫైడ్ పొందారు. చెల్లించలేని కొంతమంది జిల్లా విద్యాధికారి సుశీలరావుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన మండల విద్యాధికారికి ఈ విషయమై విచారణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి జోవియల్ పాఠశాలలో మంగళవారం విచారణ చేపట్టారు. పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్, బానురేఖలను ప్రశ్నించారు. వారు పాఠశాల ఫీజులు మాత్రమే వసూలు చేశామని ఎలాంటి అదనపు డబ్బులు డిమాండ్ చేయలేదని ఆయనకు వివరించారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనన్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. అయితే విద్యార్థుల నుండి ముక్కు పిండి మరి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహించలేకపోతున్నారు. పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని కోరుతున్నారు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యం వాదన మరోలా ఉంది. విద్యార్థిని ఫీజు మాత్రమే చెల్లించారని పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉన్నా.. తమ వద్ద లేవని కొంత మాత్రమే చెల్లించారని యాజమాన్యం పేర్కొనడం గమనార్హం

# ఇంటి అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు

- నేషనల్ మార్ట్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా నాలుగు కమర్షియల్ నిర్మాణాలు
- నాగారం మున్సిపల్ లో టీఎస్‌బి పాస్ చట్టాలు ఉన్న లేనట్టేనా..!?
- నాగారం కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇస్తే చట్టాలతో సంబంధం లేకుండా నిర్మాణం చేసుకోవచ్చా.. !?






**నాగారం,మార్చి 25,(నవభూమి న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం నుంచి ఈ సి ఐ ఎల్ కు వెళ్లే ప్రధాన రహదారి నేషనల్ మార్ట్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా ఏకంగా నాలుగు కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తున్న నిర్మాణదారుడు. దీనికి వత్తాసు పలుకుతున్న నాగారం మున్సిపల్ కమిషనర్... ప్రతిరోజు తమ కిందిస్థాయి సిబ్బంది విధుల్లో భాగంగా లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏదేమైనప్పటికీ నాగారం ప్రధాన రహదారి పక్కన కమర్షియల్ నిర్మాణాలు జరుగుతుంటే అటువైపు కన్నెత్తి చూడని వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమాలతో.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టడం అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటూ నాకు మా సార్ కు మామూలు ఇస్తే చాలు ఎలాంటి పర్మిషన్ అవసరం లేదని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ.. లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న నాగారం మున్సిపల్ కమిషనర్ వైనం. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులు,ప్రజా సంఘాలు ప్రజలు కోరుతున్నారు.



# కాళికామాత దేవాలయానికి హైడ్రా నోటీసులపై ఆగ్రహం

- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వం
- ఆలయ భూములను అమ్ముకోవాలని చూస్తే సహించేది లేదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ హెచ్చరిక



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 25:** 400 ఏళ్ల చరిత్ర గల కాళికామాత దేవాలయానికి హైడ్రా నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా ఇచ్చిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోకుంటే భక్తుల తిరుగుబాటుకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం భక్తులు, స్థానిక నాయకులతో కలిసి బిజెపి నేత రవికుమార్ యాదవ్ మంగళవారం అమ్మవారిని దర్శించుకుని స్థానిక నాయకులు, భక్తులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానక్రాంగూడ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి భక్తి శ్రద్ధలతో కొలిచే కాళికామాత అమ్మవారి ఆస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చి హిందువుల మనోభావాలను కించపరిచి, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వందల చరిత్ర ఉన్న ఆలయ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి చూస్తున్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు పరిధిలో ఉన్న ఈ ఆలయ భూములకు హైడ్రా అధికారులు అత్యుత్సాహంతో నోటిసులు ఇచ్చి స్థానిక ప్రజలను, భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. హిందువుల ఆలయాల జోలికొస్తే హైడ్రా అయినా, ప్రభుత్వం అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, హిందూ సమాజం, భక్తుల తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. హైడ్రా ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కితీసుకోకుంటే భారతీయ జనతా పార్టీ అధిష్టానంతో చర్చించి ఆలయ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అల్టిమేటం ఇచ్చారు. హైడ్రా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి భక్తులను ఇబ్బందులు పెట్టవద్దని నోటీసులు ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దర్శన్ సింగ్, కైలాస్ సింగ్, శివ సింగ్, కన్నయ్య లాల్, బిజెపి నాయకులు గంగల రాధాకృష్ణ యాదవ్, కర్చర్ల ఎల్లేష్, తిరుపతి, వరలక్ష్మి, కవిత, బాలాజీ, మహేందర్, సుమన్, శూలాల్, అరుణ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్: బిల్డర్లపై గుస్సా

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ నగరంలోని పలు చెరువులను పరిశీలించారు. ఖాజాగూడలోని కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌ను మట్టితో నింపుతున్న బిల్డర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తకుంట ఎఫ్‌టీఎల‌లో మట్టిని 3రోజుల్లో తొలగించాలని బిల్డర్లను హెచ్చరించారు. మట్టిని తొలగిస్తామని వంశీరామ్ బిల్డర్లు కూడా తెలిపారు.కొత్తకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. ఇదే విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని తెలుసుకోవడానికి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలని అన్నారు.

# ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానీయుడు అంబేద్కర్

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్




**కూకట్‌పల్లి, మార్చి 25, నవభూమి ప్రతినిధి:** ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. మంగళవారం దయారుగూడ అంబేద్కర్ విగ్రహ%శీ% వద్ద సింగూరు పాండు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న షెడ్డు కు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, సంజీవ, మేకల రమేష్, మధుగౌడ్, నరసింహ, గోవిందు, అనిల్, రమణ, జ్యోతి, బండి సుధా, స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 28 లక్షల విలువగల 126 చరవాణీలను బాధితులకు అందజేసిన పోలీసులు



**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** విలువైన చరవాణీలను వివిధ కారణాలతో పోగొట్టుకున్న వారికి తిరిగి వాటిని రికవరీ చేసి భాదితులకు బాలనగర్ డిసిపి అందజేశారు. సైబరాబాద్ కమిషనరేట్ లోని 8 పోలీస్ స్టేషన్లు (కెపిహెచ్బి, జీడిమెట్ల, బాచుపల్లి సనత్ నగర్, కూకట్పల్లి, అల్లాపూర్ జగద్గిరిగుట్ట ,బాలానగర్) పరిధిలలో ని భాదితులకు చరవాణీలను అందజేశారు. పోగొట్టుకున్న 28లక్షల విలువ గల 126 చరవాణీలను రికవరీ చేసినట్లు బాల నగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు

# పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

**గుండాల మార్చి 25 నవభూమి:** పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం గుండాల మండలం పర్యటనకు వచ్చిన డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్ కి పివైఎల్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జెడ్పి డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్శక రవి, మండల అధ్యక్షులు తాటి రమేష్ మాట్లాడుతూ పోతిరెడ్డిగూడెం గ్రామంలో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పునెం లక్ష్మయ్య ఇంటి నుండి బొడ్రాయి వరకు అలాగే అరెం నాగేష్ ఇంటి నుండి బొడ్రాయి వరకు ఈ రెండు సిసి రోడ్లు తక్షణమే నిర్మించాలని జెడ్పి డిప్యూటీ సీఈవో కి విన్నవించుకున్నారు.


# రాజీవ్ యువ వికాసం' యువతకు వరం

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 25:** యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని యువత ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులతో కలిసి 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు, ఈ పథకం కోసం రూ.6వేల కోట్ల కేటాయించారని అన్నారు. ఈ పథకం కింద రూ.1 లక్ష వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ, రూ.2 లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ, రూ.3 లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలియజేశారు. ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం



ఉపాధి యూనిట్లను స్థాపించడానికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని అన్నారు. దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని, ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాయితీ రుణ మంజూరు పత్రాలు అందచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కృష్ణ ముదిరాజ్, ఉరిటి వెంకట్రావు, వీరేందర్ గౌడ్, జి.సంగారెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మిరియాల ప్రీతం, మన్నేపల్లి సాంబశివరావు, సౌందర్యరాజన్, మారెల్ల శ్రీనివాస్, రేణుక, మాజీ కౌన్సిలర్ కె.సునీత ప్రభాకర్ రెడ్డి, బాప్పక నాగమణి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, పార్వతి, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

- హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌లు
- దయార్ గూడలో షెడ్ ఏర్పాటుకు శంకుస్థాపన





**కూకట్‌పల్లి, మార్చి 25, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ దయారు గూడ లోని శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లు పాల్గొని పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం సింగూర్ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ కు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షెడ్ ఏర్పాటుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, దయారుగుడా అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని ప్రసంగాన్ని వక్రీకరించిన యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి
- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో బీజేపీ నాయకుల ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (నవభూమి ప్రతినిధి):** దేశ ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా మార్పిడి చేసి వక్రీకరించిన సౌర్స్ సంసాద్ టీవీ యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సదరు యూట్యూబ్ ఛానల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీసీ, ఎస్సీ, ఎస్టీల విషయంలో చేసిన ప్రసంగాన్ని, సోర్స్ సాండ్ టీవీ యూట్యూబ్ ఛానల్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రసంగాన్ని మొత్తం వక్రీకరించి వ్యతిరేక ఓడలను జోడించి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేశారని ఆరోపించారు. దేశ ప్రతిష్ఠ తో పాటు ప్రధాన మంత్రి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారని అన్నారు. కాబట్టి వెంటనే సదరు యూట్యూబ్ ఛానల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ నాయకులు దొంద రమణ రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ చారీ, సత్యనారాయణ, విజయ్ కుమార్, శేఖర్, బాల శివుడు, గుంటి రవి, శ్రీనివాస్, మహేందర్, సురేష్, రాజు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్





**కూకట్‌పల్లి, మార్చి 25, నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆధ్వర్యంలో రామారావు నగర్ లో మంగళవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు హిందూ ముస్లిం సోదరుల మధ్య నెలకొన్న ఐక్యతను తెలియజేస్తుందన్నారు.

## యుజిసి డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ బిల్, ఎన్ఇపి 2020ని వెంటనే రద్దు చెయ్యాలి - గొల్ల జాన్






**న్యూఢిల్లీ -(నవభూమి బ్యూరో)24-03-25** న్యూఢిల్లీ ఢిల్లీ వేదికగా బిజెపి ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అయినటువంటి యుజిసి డ్రాఫ్ట్ రెగ్యులేషన్, ఎన్ఇపి 2020 రద్దు చేయడానికి మరియు పేపర్ లీకులను ఆపి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని ప్రధాన డిమాండ్లతో అఖిలపక్ష విద్యార్థి సంఘాలతో ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి తెలంగాణ నుంచి గొల్ల జాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎన్ఎస్ఐ. నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎన్ఎస్ఐయుజాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి కి లోక్సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారికి మద్దతుగా నిలిచి బిజెపి ప్రభుత్వం తెచ్చిన యూజీసీ డ్రాఫ్ట్ బిల్ నే తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఈ పోరాటం ఆగదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మన్నె జీవన్, ఎం.సాయి కిరణ్ అనూప్ ఉనియాల్, చింటూ గారు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జలగం యువసేన నారాయణరావు

**అన్నపురెడ్డిపల్లి మార్చి 25 నవభూమి:** మండలంలోని తాటిబుచ్చనగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోండ్రు రత్నం బాబు వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన జలగం యువసేన కార్యవర్గ అధ్యక్షులు నాని నారాయణ రావు

# ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటన





**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 24:** మార్చ్ నెల 27,28,29 తేదీ లలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందం పర్యటనను సద్వినియోగం చెసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు.మంగళవారం నాడు అదిలాబాద్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 27 నాడు ఉదయం పది గంటలకు గుడి హత్నూరలో అంబేద్కర్, కొమరభీమ్ విగ్రహాలకు పూలమాలలు వెసి నివాళులు అర్పిస్తారు.అనంతరం అత్యాచారానికి గురైన దళిత మైనర్ బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. తర్వాత అదిలాబాద్ జిల్లా కలెక్టరెట్ లో ఎస్సి, ఎస్టీ అత్యాచారాలు,భూమి సమస్యల పై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష చెసి దళిత, గిరిజన,అదువాసి సంఘాల నుండి వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. డిసిసి బ్యాంకులో రూల్ ఆప్ రిజర్వేషన్ అమలు పై చర్చిస్తారని వివరించారు. అనంతరం పట్టణం లోని కోమరంభీమ్ కాలనీ లో ఇళ్ళ స్థలాల కొసం పోరాట చెస్తున్న అదివాసిలను కలుస్తారని వివరించారు.రాత్రి గుడి హత్నూర మండల చిన్న మాల్కాపూర్ గ్రామంలో గిరిజనుల సంస్కృత కళారూపాలను తిలకిస్తారు.28 నాడు ఉదయం 11 గంటలకు అసిఫాబాద్ కలెక్టరెట్ లో,మధ్యాహ్నం మంచిర్యాల కలెక్టరెట్ లలో అట్రాసిటి, భూమి సమస్యల పై సమీక్షించి బాధితుల నుండి వినతిపత్రాలను స్వీకరిస్తారని తెలిపారు.29 నాడు ఉదయం సింగరేణి ఉద్యోగులతో సమావేశమౌతారని శంకర్ వివరించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటనను దళిత,గిరిజన సంఘాలు సద్వినియోగం చెసుకొవాలని కొరారు. ఈ కార్యక్రమం లో అదివాసి నేత పెద్దురి లక్ష్మణ్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,బ్యాగరి వేణు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న డా. కుసుమ భోగరాజు

■ ఆదర్శ ఫౌండేషన్ కేకేఆర్ఎమ్ ట్రస్ట్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్న డా.కుసుమ భోగరాజు



**హైదరాబాద్ 25, మార్చి ( నవభూమి ):** ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్. 2010లో డాక్టర్ బి. బి.ఆర్ కే. నీలంకపూర్ స్థాపించిన ఈ రికార్డ్స్ సంస్థ 170 దేశాల్లో వివిధ రంగాల్లో ప్రముఖులైన వారిని ఈ రికార్డు బుక్ లో నమోదు చేసి గౌరవిస్తారు. ఈ రికార్డ్ సంస్థలో ఇప్పటిదాకా సెంట్రల్ మినిస్టర్ కిషన్ రెడ్డి, సూపర్ స్టార్ రజినీకాంత్. ఎస్పీ బాలసుబ్రమణ్యం. చిన్న జీయర్ స్వామి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్. పత్రీజీ మహారాజ్. ఇలా ఎంతోమందికి భారత దేశంలో వారి వారి ప్రతిభను చాటి చూపిన మహనీయులకు చోటు దక్కింది. ఆ కోవలోని వారే ప్రముఖ సంఘ సేవకులు. కుసుమ భోగరాజు. మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆదర్శ ఫౌండేషన్ స్థాపించిన డా. కుసుమ భోగరాజు 1996 నుండి సమాజానికి సేవ చేస్తున్నారు. ఈ ఫౌండేషన్ వైద్య శిబిరాలు, విద్యా సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో సహా 1,000 కి పైగా కార్యక్రమాలను నిర్వహించారు, దీని ద్వారా దాదాపు 15,000 మందికి ప్రయోజనం చేకూరింది. ఇది ఆర్థిక సహాయం, నిత్యావసరాలు మందుల పంపిణీ చేయడం, వైద్యుల సహాయంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తించబడింది. దీంతో ఇండియా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, డా కుసుమ భోగరాజుకు ప్రశంసా పత్రాన్ని స్వయంగా అందజేశారు.

# శామీర్‌పేటలో ఘనంగా ఇఫ్తార్ విందు





**శామీర్‌పేట, మార్చి 24 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట జామ మజీద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, శామీర్‌పేట తహసిల్దార్ యాదగిరి, పేట్ బషీరాబాద్ ఏసిపి కె. రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, పలువురు ఎస్ఐలు, మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచు బత్తుల కిషోర్ యాదవ్, శామీర్‌పేట సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, శామీర్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ముజిబుద్దీన్, మాజీ ఎంపీటీసీ డప్పు సాయిబాబా, నాయకులు చాంద్ పాషా, మహ్మద్ యూసుఫ్, ఇర్ఫాన్, అజ్మద్, నజం యూసుఫ్, ప్రభాకర్ రెడ్డి, అశోక్, ఆనంద్, శ్రీకర్ రెడ్డి, యాదగిరి, రవి, హనుమాన్ దాస్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మతసామరస్యానికి ప్రతీక: కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ



హైదరాబాద్ 25 మార్చి ( నవభూమి): పవిత్ర రంజాన్ మాసంలో మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తూ సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అశోక్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. నీలిమ మాట్లాడుతూ, తెలంగాణ సర్వమత సమ్మేళనానికి నిలయమని, మత సామరస్యానికి రాష్ట్రం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఏ మత పండుగ అయినా తెలంగాణ ప్రజలు మతభేదాలను మరిచి, సామూహికంగా జరుపుకోవడం గొప్ప ఆనవాయితీ అని ఆమె అన్నారు. మంచి విలువలు ఎక్కడ ఉన్నా స్వీకరించాలి అనే సందేశాన్ని ప్రతి మతం అందిస్తుందని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ముస్లిం సోదర, సోదరీమణులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ – మార్చి 25:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పటు చేసిన చలి వేంద్రని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,రంగయ్య ,కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆశాల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 25 : తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు,రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య తీవ్రంగా ఖండించారు.తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీలు,కార్మిక హక్కులు గుర్తు చేస్తూ ఆశా,అంగన్వాడి టీచర్స్, మధ్యాహ్నభోజన కార్మికులు అసంఘటిత కార్మికులు శాంతియుత నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారం రోజులుగా వీరిపైఅనేక ఆంక్షలు నిర్బంధాలు విధిస్తున్నారని కార్మికుల కార్మిక సంఘం నాయకుల వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లొకేషన్స్ ద్వారా ఇంటి వద్దకెళ్లి రాత్రి సమయాలలో హౌస్ అరెస్టు చేయటం నిర్బంధించటం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు.సోమవారం ఆశాలను అరెస్టు చేసిన దానికి నిరసనగా మంగళ వారం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.

## వివాదంగా మారుతున్న మచ్చ బొల్లారం చెత్త డంపింగ్ యార్డ్ సమస్య

- హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు
- పోలీసు బందోబస్తు మధ్య పనులు
- కాలనీల జేఏసీ జేఏసీ వాసుల ఆందోళన

అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 25 : అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం హిందూస్మశాన వాటికలో చెత్త డంపింగ్ అంశం రోజురోజుకు వివాదంగా మారుతుంది . ఇదే అంశమై మంగళవారం అల్వాల్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు . మరోవైపు హిందూ స్మశాన వాటిక స్థలంలో రాంకీ సంస్థ శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు . చెత్త డంపింగ్ వల్ల దుర్వాసన వెదజల్లుతూ కాలనీవాసులు ఉండలేకపోతున్నామని కాలనీవాసులు వ్యతిరేకిస్తున్నారు . సంబంధిత స్థలానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అధికారులు చెబుతున్నారు మరోవైపు పోలీస్ బందోబస్తు మధ్యన నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో వివాదంగా మారుతుంది ఇదే అంశమై సంబంధిత నిర్మాణాలు నిలిపివేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లు నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 40 కాలనీల ప్రజలు దుర్వాసన దుర్గం తట్టుకోలేకపోతున్నామని దీనివల్ల రకరకాల జబ్బులు వస్తున్నాయని ఆందోళన చేస్తున్నారు . రాంకీ సంస్థకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు స్పష్టం చేస్తున్నారు అయినా పనులు కొనసాగుతున్నాయి. హైడ్రా కమిషన్ రంగనాథుని కలిసి ఫిర్యాదు చేయటంతో వారు బుధవారం పర్యటించనున్నట్టు తెలిసింది









## వైభవంగా లార్డ్స్ పాఠశాలలో 'క్రీడో' కార్యక్రమం

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రయోగాలు, ప్రదర్శనలు




అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 25 (నవభూమి ప్రతినిధి): తుర్కయంజాల్ లోని లార్డ్స్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థుల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. క్రీడో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని అన్నారు. అటువంటి విద్యను మరచిపోవడం జరగదని, అందుకే లార్డ్స్ విద్యా సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని (క్రీడో ) అవలంభిస్తుందని తెలియజేశారు. చిన్నారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువును చూస్తే, పిల్లల భవిష్యత్ మీద సంపూర్ణ





నమ్మకం ఉందన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, ఇంచార్జి వెంగల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బెట్టింగులపై ప్రత్యేక దృష్టి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 25: ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి పెట్టి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘా పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకోలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలన్నారు. కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశంలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని,

# కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**హైదరాబాద్ - మార్చి 25: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ 2025 - 26 సమావేశాల్లో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2023 లో నాటి ముఖ్యమంత్రివర్యులు, పెద్దలు కేసీఆర్ కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఇటు డిగ్రీ విద్యార్థులకు, అటు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతామన్నారు

# దమ్మాయిగూడ తై బజార్‌ను మంగళపూరి కిరణ్ కైవసం

## ఏకంగా రూ.31,06,000/- వేల రూపాయలకు పాట రూపంలో దక్కించుకున్న మంగళపూరి కిరణ్



**దమ్మాయిగూడ,మార్చి25,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయంలో 2025-26 సంవత్సరమునకు తైబజార్ కు వేలంపాట నిర్వహించడం జరిగింది. తైబజార్ వేలంపాటలో మంగల్ పురి కిరణ్, పి.బస్వారెడ్డి, ఎన్.కృష్ణారావు లు ముగ్గురు తైబజార్ వేలంపాటలో పాల్గొన్నారు. ప్రభుత్వంవారి పాట రూ.30, 25,000/- ఉండగా ముందుగా మంగళపూరి కిరణ్ ఏకంగా రూ.31,06,000/- వేల రూపాయలకు పాట రూపంలో దక్కించుకోవడం జరిగింది. ఎన్.కృష్ణారావు రూ.31,05,000/- రెండో స్థానంలో నిలిచి పోయారు. చివరగా దమ్మాయిగూడ మున్సిపల్ తై బజార్ ను మంగళపూరి కిరణ్ ఏకంగా రూ.31,06,000/- వేల రూపాయలకు పాట రూపంలో దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి,మేనేజర్ ఎ.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



**మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సదానందం పాల్గొన్నారు.నవభూమి/ కుత్బుల్లాపూర్,**

# జేఎన్టీయూ హెచ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

■ **బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**కూకట్‌పల్లి, మార్చి 25, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మంగళవారం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ లతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యలు, మెస్ సమస్యలను, బి బి ఏ, ఎంబీఏ కోర్సులకు సంబంధించిన సమస్యలను, స్పోర్ట్స్ మెటీరియల్ పైన వీసీని కలవడం జరిగిందన్నారు. దీంతో విసి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని సర్కులర్ జారీ చేసిన విధానం సరైనది కాదని విద్యార్థులకు సమస్యల మీద ప్రశ్నించే అవకాశాన్ని యూనివర్సిటీ వేదికల మీద తప్పకుండా కల్పించాలని విసి ని కోరినట్లు ఆయన చెప్పారు. రాజకీయపరమైన అంశాలు తప్ప విద్య రంగ సమస్యలపై ఆంక్షలు లేకుండా చూస్తామని చెప్పారని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అనేక అంశాలపై విసి తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీలో గెలుపు ముఖ్యం కాదు పాల్గొనడమే గెలుపుతో సమానం

- **జేఎన్టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి**
- **ఘనంగా ప్రారంభమైన వైస్-ఛాన్సిలర్ ట్రోఫీ అంతర్-కళాశాల క్రీడా పోటీలు**
- **విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతోనే పోటీల ఏర్పాటు**
- **జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు యూనివర్సిటీ అన్ని విధాలుగా సహాయం అందిస్తుంది**
- **క్రీడా అభివృద్ధికి జెఎన్‌టియు హెచ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది**

**కూకట్‌పల్లి, మార్చి 25, (నవభూమి ప్రతినిధి) :** క్రీడా పోటీల్లో గెలుపు ముఖ్యం కాదని, పాల్గొనడమే గెలుపుతో సమానమని జేఎన్టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ లో ఈ నెల 25, 26 వ తేదిలలో జరిగే వైస్-చాన్సలర్ ట్రోఫీ అంతర్-కళాశాల క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి పాల్గొని విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో జేఎన్టీయూహెచ్ అనుబంధ, స్వయం ప్రతిపత్తి కళాశాలల నుండి పురుషులు, మహిళల కబడ్డీ, ఖోఖో జట్లు ఉత్సాహ పూర్వకంగా పాల్గొన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు నా బాల్యాన్ని గుర్తు చేశాయి అంటూ తన విద్యార్థి దశ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యతో పాటు క్రీడలు కీలక భూమికను పోషిస్తాయన్నారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని, జట్టు భావాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించామన్నారు. జేఎన్టీయూహెచ్ నుండి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే ప్రతిభావంతులైన క్రీడాకారులకు విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని విశ్వవిద్యాలయం ఆకాంక్షింస్తునట్లు తెలిపారు. విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ, క్రీడా అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, సీనియర్ ప్రొఫెసర్ బాలు నాయక్, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ బి. కైలాష్ యాదవ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డి. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# మంచినీటి సమస్య పరిష్కరించాలి

### బిజెపి అధ్యక్షులు పి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ వాసులు దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ కార్యాలయ ముందు గల డబల్ బెడ్ రూమ్ 3,5,8 బ్లాక్ల నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాలతో ఎంపీ లాడ్స్ నిధులతో పంపు సెట్ల తో కూడిన 3 బోర్లు కలెక్టర్ నుండి శాంక్షన్ రావడం జరిగింది కావున మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ గారిని కలిసి కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని దయచేసి వెంటనే వర్క్ ఆర్డర్ ఇచ్చి బోర్లు వేయించాలని కమిషనర్ ను కోరారు. గత ఫిబ్రవరి 17 న కాలనీ వాసులు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డిని కలిసి మంచినీటి సమస్య తీవ్రత గురించి తెలియజేయడం జరిగింది ఈ యొక్క సమస్య వెంటనే ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకవెళితే ఎంపీ గారు మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఎన్ని చోట్ల డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఉన్నాయి ఎక్కడెక్కడ నీళు ఇతర సమస్యలు ఉన్నాయో సమాచారం సేకరించమని సహాయకులను ఆదేశించడం జరిగింది గండి మైసమ్మలో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నందు బోర్లు మంజూరు చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు గణేష్, నాగమణి, మధు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్యులు రాజకీయాలలో రాణించాలి

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఆర్యవైశ్య సంఘం ఉగాది పంచాంగం ఆవిష్కరణ



**మేడ్చల్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని జెవిఆర్ ఫంక్షన్ లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన మేడ్చల్ మండల, పట్టణ,యువజన, మహిళ విభాగం ప్రమాణ స్వీకారోత్సవ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ ఆర్య వైశ్య సంఘం మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చందా నాగ భూషణం గుప్తా, హాజరయ్యారు. వాసవి మాత చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అమరులైన ఆర్యవైశ్యులకు నివాళులు అర్పించారు.మేడ్చల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్లు శ్రావణ్ గుప్తా, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సఖిలం చంద్రమౌళి గుప్తా, మేడ్చల్ మండల యువజన అధ్యక్షుడిగా బొమ్మ వెంకట్ గుప్తా,మహిళ అధ్యక్షురాలిగా రాగం సంగీత గుప్తా లతో పాటు కార్యవర్గంలో ఉన్న సభ్యులతో చందా నాగభూషనం గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజిక ,రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు .నిరుపేద వైశ్య కుటుంబాలకు చేయూత అందిస్తామని ఆమె తెలిపారు.మేడ్చల్ పట్టణంలో వాసవి మాత ఆలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముద్రణ చేయించిన ఉగాది పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం మండల,పట్టణ,యువజన, మహిళ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# యువకున్ని బలితీసుకున్న క్రికెట్ బెట్టింగ్

## ■ రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



**మేడ్చల్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** బెట్టింగులు కుటుంబాలను బలి తీస్తున్నాయి. ఈరోజుక్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుండ్ల పోచంపల్లికి చెందిన సోమేష్ ( 29 ) క్రికెట్ ఆడడంతో పాటు క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్ లలో రెండు లక్షల ను పోగొట్టుకోవడంతో మనస్థాపానికి చెంది గౌడవెల్లి పరిధిలో రైలు పట్టాల పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారుఎంఎంటీఎస్ రైలు ఘటనలోపోలీసుల దర్యాప్తు ముమ్మరం నిందితుడిని గుర్తించిన రైల్వే పోలీసులు నిందితుడు మేడ్చల్ జిల్లా గౌడవెల్లికి చెందిన జంగం మహేష్గా గుర్తింపుబాధితురాలినిపరామర్శించినబిఆర్ఎస్ నేతలు,,మేడ్చల్ ఎంటీఎస్ రైలు లో జరిగిన అత్యాచార యత్నం ఘటనలోపోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడిని రైల్వే పోలీసులు గుర్తించారు. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన జంగం మహేష్ గా పోలీసులు గుర్తించారు. ఎంఎంటీఎస్ రైల్లో అత్యాచార యత్నం నుండి తప్పించుకోవడానికి ట్రైన్లో నుండి దూకిన బాధితురాలు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలని బి ఆర్ ఎస్ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, వి శ్రీనివాస్ గౌడ్ లు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, మహిళలపై అత్యాచార కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయని ఆరోపించారు. మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలని, బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని, రాష్ట్రంలో షీ టీమ్స్ వైఫల్యం చెందాయని ఆరోపించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కాంగ్రెస్ నేతలు రాజకీయ వేదిక చేశారని, కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు



వదిలేయాలని కోరారు. లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షణ చేయవచ్చుని, సెక్రటేరియట్లో జరగాల్సిన కార్యక్రమాలు కమాండ్ కంట్రోల్లో చేస్తున్నారని, కమాండ్ కంట్రోల్ ను పోలీసులకు అప్పగించి శాంతి భద్రతలను కాపాడాలని మంత్రులు సబిత ఇంద్రారెడ్డి , వి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు

# ఏఐసీ మహీంద్రాలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహణ







**కుత్బుల్లాపూర్-మార్చి 25,:(నవభూమి ప్రతినిధి) 2025:** విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఏఐసీ మహీంద్రా, ఆల్-ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏఐసీటీఈ, మినిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ ఎంఐసీ సహకారంతో ఈనెల మార్చి 18 నుంచి 22వ తేదీ వరకు ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఎఫ్డీపీని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వివిధ ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 50 మంది అధ్యాపకులు, ఇన్‌క్యుబేషన్ నిపుణులు హాజరయ్యారు. విద్యార్థుల ప్రాజెక్టులు, స్టార్టప్‌లకు ప్రోత్సహించడం, అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను కల్పించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఈ సందర్భంగా ఏఐసీ మహీంద్రా సీఈఓ ఇస్మాయిల్ అక్బానీ మాట్లాడుతూ అధ్యాపకులలో వ్యాపారతత్వాన్ని పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆధ్వర్యంలో సాగే ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన సాధనాలు, దృష్టికోణాలను అధ్యాపకులకు అందించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సెషన్లు ప్రఖ్యాత అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు నిర్వహించారు. ముఖ్యంగా యోగేశ్ బ్రహ్మంకర్ ఇన్నోవేషన్ డైరెక్టర్, ఎంఐసీ ప్రొఫెసర్ ప్రసాద్ తీగలపల్లి (ప్రొఫెసర్, స్టూడెంట్ స్టార్టప్‌లు, ఐఐఎం ముంబై), యాసీన్ షరీఫ్ (ఎన్ఎస్ఆర్సీఈఎల్, ఐఐఎం, బెంగళ) ఉన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా అధ్యాపకులు ఆవిష్కరణలు, వ్యాపారతత్వాన్ని తమ బోధనా విధానాలు, విద్యా సంస్థల వ్యవస్థలలో కార్యాచరణ వ్యూహాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ కార్యక్రమం అకాడెమిక్ ఎకోసిస్టమ్‌ను శక్తివంతం చేయడంలో ఏఐసీ మహీంద్రా, మహీంద్రా యూనివర్సిటీ దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. అధ్యాపకులను సరైన సాధనాలు, వ్యాపారతత్వ దృష్టికోణాలతో శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు నేతృత్వంలో జరిగే ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రభావం చూపాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భీమా రెడ్డి (మేనేజర్, ఎస్సీఆర్ఓ, ఏఐసీటీఈ, ఎంఓఈ ఇన్నోవేషన్ సెల్), డాక్టర్ అనాది పాండే (డీన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్), డాక్టర్ రాజ్‌కుమార్ ఫటాటే (హెడ్, సెంటర్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్), డాక్టర్ బీకే చక్రవర్తి (డీన్, స్కూల్ ఆఫ్ డిజైన్ ఇన్నోవేషన్), శ్రీపర్ణ చౌదరి (ఇంక్యుబేషన్ మేనేజర్, కో-ఆర్డినేటర్) పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

**దమ్మపేట మార్చి 25 నవభూమి:** దమ్మపేట మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దమ్మపేట లోని కాలనీలలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అనేక బాధలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని, ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఓట్లకు ముందు మీ సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత మొఖం సాటేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అందరికీ డబల్ బెడ్ ద్రుమ్ ఇండ్లు స్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఇవ్వలేదని, మల్లారం కాలనీలో నిరు ప్రయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలలో పేదల వేసుకున్న గుడిసెలను దుర్మార్గంగా తొలగించారని తొలగించిన వారికి ఈనాటికీ కూడా ఇళ్ల స్థలాలు చూపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతి నిరుపేదకు ఉండటానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఇడ్ల స్థలం, అందరికీ ఇందిర ఇండ్లు,ఇస్తామని చెప్పి అధికారం లో వచ్చి 15 నెలలు అయినప్పటికీ ఎక్కడ ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో కాకుండా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం మాటలతోటి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని,తక్షణమే మండల రెవెన్యూ అధికారులు స్పందించి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని దమ్మపేటలో ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వాన ఇళ్ల స్థలాలు లేని పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## బంగారు మైసమ్మ బోనాలతో అమ్మవారి నుంచి దర్శించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ మెట్టుకాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ లో బంగారు మైసమ్మ తల్లి బోనాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాది రెడ్డి గారు పరుష శ్రీనివాస్ యాదవ్ వేణుగోపాల్ రెడ్డి గోపాల్ యాదవ్ మంజునాథ్ గారు గణేష్ సుందరాజు జగన్ మురుగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఆస్తి పన్ను చెల్లించని వారిపై చట్టపరంగా చర్యలు : కమిషనర్

**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** ఆస్తిపన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించినారు, ముఖ్యంగా పెండింగ్ బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి, ఆస్తిపన్ను చెల్లించాలని సూచించారు, అలా చెల్లించలేని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు., అదేవిధంగా అన్ అసెస్మెంట్ అండర్ అసెస్మెంట్ ప్రాపర్టీలు ఏమన్నా ఉంటే వెంటనే గుర్తించి ఆస్తిపను విధించాలని సూచించారు, గృయజమానుదారులందరూ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా వ్యాపార సముదాయాలు అనగా కిరాణా షాపులు, హెూటల్స్, రెస్టారెంట్లు లకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు







## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే పార్టీ రమ శ్రీశైలం గౌడ్ గారులి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. తన దృష్టికి వచ్చిన నియోజకవర్గ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్‌ను, ఎమ్మెల్యే వివేకానందను కలిసిన నర్సింహా ముదిరాజ్






**కుత్బుల్లాపూర్ - మార్చి 25:(నవభూమి ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీ జగద్గిరిగుట్ట డివిజన్ సీనియర్ నాయకులు దొంతి నర్సింహా ముదిరాజ్ తన జన్మదినం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ మంత్రి కేటీఆర్ ను, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కేపీ. వివేకానంద్ లను కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు నర్సింహా ముదిరాజ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

### ఆశా వర్కర్లపై దాడి చేసిన పోలీసులను అరెస్టు చేయాలి

### ఆశా వర్కర్లకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ములకలపల్లి మార్చి 25 నవభూమి:** రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సెంటర్ లో ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోటి సెంటర్ లో ఆరోగ్యశాఖ కమిషనరేట్ వద్ద ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చెప్పి ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకొని ఆశా వర్కర్లపై మహిళలని చూడకుండా దాడులకు పాల్పడ్డా పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో అరెస్టులు, నిర్బంధాలు ఉండవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కల్పిస్తున్నామని ప్రశ్నించే గొంతులకు స్వేచ్ఛ కల్పిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలల్లో నిజాయితీ లేదని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల పై జరిగిన దాడిని ఖండించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా వ్యాధుల నివారణలో ఆశా వర్కర్లు ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆశా వర్కర్లపై దాడిని వ్యతిరేకించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం రోజు ఆయన చెప్పిన మాటలలో ప్రజా పాలన ప్రభుత్వం లో ఎలాంటి అరెస్టులు ఉండవని ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ప్రశ్నించుకోవచ్చని చెప్పి ఆశా వర్కర్లపై దాడి చేయించడం సరైనది కాదని అన్నారు. ఆశా వర్కర్ల పై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు.అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం పిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.క్వాలిటీతో కూడిన చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన ఆశ వర్కర్లను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి కీసరి జయ, కొర్రి పద్మ, నల్లి సూజత, మేరీ, మీనా, రోసమ్మ, నాగమణి, కమల, జ్యోతి, జయ, శ్యామల, దీనాకుమారి, అన్నపూర్ణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ నిర్మాణ పనులు పరిశీలించిన, ఆర్‌డిడి బి.సీతారాములు

**మణుగూరు మార్చి 25 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులను మంగళవారం ఆర్ డి డి బి సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ టి సి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఏ టి సి నిర్మాణ పనుల విషయాలను గురించి సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాలకు సంబంధించి నిర్మాణ పనులు వేదవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు ఏటిసి మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఓ జి.రవి, సూపరింటెడెంట్ టిఎన్ జ్యోతి రాణి, వీటివోలు జివి కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, నరసయ్య, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.